**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.18.09.2018.**

# స్నాచింగ్ కేసులో నిందితుడికి 3 నెలల జైలు శిక్ష

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం నెం.249/2018 సెక్షన్ 382 ఐ.పి.సి.** కేసులో నిందితుడైన భవానీపురానికి చెందిన షేక్ సుభానీ(24)పై ది.18.09.2018న 4వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితుడుకి 3 నెలలు జైలు శిక్ష విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ది.01.05.2018వ తేది ముమ్మలనేని ప్రసాదు నిజామాబద్ నుండి విజయవాడ వచ్చి రాత్రి 10.05 నిమిషాలకు ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలోని గొల్లపూడి సెంటర్ వద్ద గుంటుపల్లి వెళ్ళుటకు ఆటోను ఎక్కగా తనతో పాటు ఆటో డ్రైవర్ మరియు ఇద్దరు వ్యక్తులు ఉండగా గుంటపల్లి సెంటర్‌కు రాగా సదరు ముగ్గురు నిందితులు ఆటోను ఆపకుంగా కొంత దూరం తీసుకుని వెళ్ళి ఎవరూ లేని ప్రదేశంకు ఆటోను తీసుకుని వెళ్ళి ప్రసాదును కొట్టి తన దగ్గరు ఉన్నటువంటి సెల్‌ఫోన్‌ను దొంగిలించడం జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి తన దగ్గర ఉన్నటువంటి సెల్‌ఫోన్‌ను దొంగిలించినట్లు ముమ్మలనేని ప్రసాదు ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదుపై ఎస్.ఐ శ్రీ ఆర్. శ్రీనుగారు కేసు నమోదు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా సెల్‌ఫోన్‌ను దొంగతనానికి పాల్పడిన నిందితుడు భవానీపురానికి చెందిన షేక్ సుభానీ(24) గుర్తించి అతన్ని ది.31.05.2018న అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి నిందితుడైన భవానీపురానికి చెందిన షేక్ సుభానీ(24)పై నేరం రుజువు కావడంతో 4వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ శ్రీమతి ఇందిరా ప్రియదర్శిని గారు ది.18.9.18న ఇతనికి 3 నెలలు జైలు శిక్ష విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

-- xx --